

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

10 ఆగస్టు 2025 పేజీలు : 08




- అద్భుత శిల్పకళలకు సజీవ సాక్షాలు మన ప్రాచీన ఆలయాలు
- సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో విశ్వహిందూ పరిషత్ కృషి అమోఘం
- ఉదయగిరిలో శ్రీనివాస కళ్యాణోత్సవంలో వేమిరెడ్డి దంపతులు



## "నయనానందకరం.. శ్రీనివాస కళ్యాణం"

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :**

ఉదయగిరి పట్టణం గోవింద నామస్మరణతో మార్మో గింది. ప్రాచీన రంగనాయకులస్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అత్యద్భుతంగా జరిగిన శ్రీనివాస కల్యాణంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన ఎంపీ వేమిరెడ్డి.. ఆలయ అభివృద్ధికి తప్పకుండా ప్రయత్నిస్తామని స్పష్టం చేశారు. ప్రాచీన ఆలయాలు భారతీయ సాంస్కృతిక వైభవానికి అద్దం పడతాయన్నారు. హిందూ సమాజా న్ని ఏకం చేయడమే లక్ష్యంగా శ్రీరంగనాథస్వామి ఆలయంలో తొలిసారిగా శ్రీనివాస కళ్యాణోత్సవం నిర్వహించిన వీహెచ్‌పి కృషిని ఆయన అభినందించారు. విజయనగర రాజులైన రాయల వారి పాలనలో ఉదయగిరి ప్రాంతం 365 ఆలయాలతో నిత్య కళ్యాణం.. పచ్చ తోరణంలా గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిందన్నారు. ఉదయగిరి ప్రాంతాన్ని

-మిగతా 2లో

## ఫ్రీ బస్సు కాదది.. షరతుల బస్సు



**వైసీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత రెడ్డి విమర్శ**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కూటమి ప్రభుత్వం త్వరలో అమలు చేసే మహిళలకు ఉచిత బస్ కాదని.. షరతులతో కూడిన బస్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత రెడ్డి విమర్శించారు. శనివారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళల ను అభివృద్ధి, సాధికారత వైపు అడుగులు వేయించిన జగనన్నకు, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు రాఖీపూర్ణిమ శుభా కాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి

-మిగతా 2లో

- పీ4 కార్యక్రమం ద్వారా అన్ని పాఠశాలలను ఆధునికరిస్తాం.
- మూలపేట బాలిక ఉన్నత పాఠశాల, వీఆర్సీ పాఠశాల, ఆర్ఎస్ఆర్ పాఠశాలలను పరిశీలించిన మంత్రి
- వీఆర్సీలో కార్పొరేషన్, విద్యాశాఖ అధికారులతో, ఉపాధ్యాయులతో మంత్రి సమీక్ష
- హైస్కూల్ నిర్వహణపై పలు సూచనలు ఇచ్చిన మంత్రి నారాయణ
- విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశం



## పేద పిల్లలందరికీ విద్యనే ఆస్తిగా అందిస్తాం

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

కార్పొరేషన్ పరిధిలోని 11 ప్రభుత్వ హైస్కూల్‌లను వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని హంగు లతో సిద్ధం చేస్తామని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. మూల పేటలోని బాలికల ఉన్నత పాఠశాల, వీఆర్సీ పాఠశాల, ఆర్ఎస్ఆర్ పాఠశాలను మంత్రి నారాయణ శనివారం పరిశీలించారు. వీఆర్సీ తరహాలోనే పాఠశాలలు మారు స్తానని మంత్రి నారాయణ తెలిపారు. ముందుగా మూలపేట బాలిక ఉన్నత పాఠశాల సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఆధునికరణ పనులను చేపట్టిన డీఎస్ఆర్ కన్‌స్ట్ర క్షన్ అధినేత సుధాకర్ రెడ్డితో మాట్లాడారు. శరవేగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. నూతన భవన నిర్మాణాలపై

-మిగతా 2లో

# జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

## టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దళితులపై వైసీపీ నేతలు రౌడీలు చేస్తున్న దాడులకు బాధ్యత వహించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తక్షణం క్షమాపణ చెప్పాలని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ డిమాండ్ చేశారు. నగరంలో శనివారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన అనుచరులు ఒక దళిత యువకుడిని రూములో బంధించి క్రూరంగా దాడి చేశారన్నారు. అమానుషంగా దాడి చేయడమే కాకుండా అతన్ని కొట్టే వీడియోలు చిత్రీకరించి బాధిత తండ్రికి పంపి పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. అయినా కూడా సిగ్గు లేకుండా మేము క్షమాపణ చెప్పాం.. మీకేం సమస్య అని మాట్లాడటం వైసిపి నాయకత్వంలోని అహంకారాన్ని బయటపెడుతుందన్నారు. పలనాడులో దళిత వృద్ధుడు సింగయ్య తలను నిమ్మకాయ నలిపినట్టు కారు టైర్ కింద నలిపి పక్కన పెట్టుకున్నారని ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందన్నారు.

## పేద పిల్లలందరికీ విద్యనే ఆస్తిగా అందిస్తాం

*(మొదటి పేజీ తరువాయి)*

అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం వీఆర్సీ పాఠశాలలో కార్పొరేషన్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించి, హైస్కూల్ నిర్వహణపై వారందరికీ సూచనలు అందజేశారు. పాఠశాల మెయింటెనెన్స్‌పై నిర్లక్ష్యం వహించవద్దని మంత్రి తెలియజేశారు. విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పేరెంట్స్ అభిప్రాయాలు తీసుకుని ముందు కెళ్లాలని వారికి దిశానిర్దేశం చేశారు. ఎంపీ వీపీఆర్ దత్తత తీసుకున్న ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్‌ని ఆధునీకరణకు సిద్ధం చేసిన డిజైన్‌ను మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. 2014-19లో వీఆర్ హైస్కూల్‌లో ఇంటర్ విద్యార్థులకు కాంపిటేటివ్ పరీక్షలకు శిక్షణ ఇచ్చామని, జిల్లా విద్యార్థులకు 50 శాతం, ఇతర జిల్లాలకు 50 శాతం కల్పించామన్నారు. ఖర్చును కార్పొరేషన్ భరించిందన్నారు. నెలకి ఆరు లక్షల జీతాలు టీచర్‌లకి నారాయణ గ్రూప్ చెల్లించిందని, మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఐఐటీ, ఎన్‌ఐటీ, మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులతో అప్పటి మేయర్ అజీజ్ ర్యాలీ కూడా నిర్వహించారని, మా మీద కోపంతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం దాన్ని మూసేసిందని మండిపడ్డారు. నగర నడిబొడ్డులోని స్కూల్‌ని కూడా మూసేశారని, స్కూల్‌ని పునః ప్రారంభిస్తానని ఎన్నికల్లో సమయంలో మాట ఇచ్చామని, అందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేసి మాట నిలబెట్టుకొన్నామన్నారు. అదేవిధంగా పేదపిల్లలకు కార్పొరేట్ విద్యను అందుబాటులోకి తెచ్చామన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా అన్ని స్కూల్స్‌ని ఆధునీకరిస్తామన్నారు. మూలాపేట బాలికోన్నత పాఠశాల, ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్స్‌ని డిఎస్సార్ బ్రదర్స్, ఎంపీ వేమిరెడ్డిలు అధునీకరిస్తున్నారని, మరికొంత మంది కూడా ముందుకు వస్తున్నారన్నారు. పేద పిల్లలకి విద్యనే ఆస్తిగా వేలాది మంది నిరుపేద పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను ఉచితంగా అందించటమే లక్ష్యం అన్నారు. 11 హైస్కూల్స్‌ని వచ్చే విద్యాసంవత్సరానికి సిద్ధం చేస్తున్నామని, వచ్చే ఐదేళ్లలో కార్పొరేషన్ పరిధిలోని అన్ని స్కూళ్ళ రూపురేఖలు మారుస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, డీఈఓ బాలాజీరావు, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, డివిజన్ కో క్లస్టర్ డాక్టర్ పోకల రవి, వైస్ ప్రెసిడెంట్ చిరంజీవి, యూనిట్ ఇంచార్జి మహేష్, డిఎస్సార్ కంస్ట్రక్షన్స్ ఎండీ అనీల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ అన్నంగి ప్రసాద్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నయనా నందకరం.. శ్రీనివాస కళ్యాణం

*(మొదటి పేజీ తరువాయి)*

పర్యాటక ఆధ్యాత్మిక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. 600 ఏళ్ల క్రితం శ్రీకృష్ణదేవరాయలు వారు నిర్మించిన రంగనాథస్వామి ఆలయం మన ప్రాచీన శిల్పకళా వైభవానికి ప్రతిరూపం అన్నారు. శ్రీనివాసుని ఆశీసులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. టిడిపి నేతలు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాఖీ పౌర్ణిమ సందర్భంగా సోదర సమానులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాఖీ కట్టడం చాలా అనందంగా ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆమె రాఖీ కట్టి ఆశీస్సులు అందుకున్నారు. ఆత్మీయానుబంధాన్ని చాటిచెబుతూ తనకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి సిఎం చంద్రబాబు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు.




రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో రాఖీ కట్టించుకొని.. దీవెనలు తీసుకున్న కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ప్రెసిడెంట్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి

# ఫ్రీ బస్సు కాదు.. షరతుల బస్సు




*(మొదటి పేజీ తరువాయి)*

నుండి ప్రజల తరపున పోరాడే మా సోదరులను అక్రమ కేసులు పెట్టి, వేధించడం బాధను కలిగిస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి అన్నలా తమకు ధైర్యం కల్పించడాన్ని కూడా జీర్ణించుకోలేక కూటమి నాయకులు రాజకీయం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో సంతోషంగా రాఖీ పండుగ జరుపుకోలేకున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం మహిళలను అన్ని విధాలుగా మోసం చేస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు మహిళలను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్నాయన్నారు. మహిళలకు సూపర్ సిక్స్ పథకాలు ఇస్తానని హామీచ్చి, అరకొరగా పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలు, ప్రజల మనసుల్లో నిలిచిపోయాని కూటమి ప్రభుత్వం బేషరతుగా పథకాలు అమలు చేస్తామని చెప్పి, నేడు షరతులు పెడుతున్నారు. తల్లికి వందనం ప్రతి బిడ్డకు ఇస్తామని చెప్పి, ఒకరికి 6 వేలు, మరొకరికి 9వేలు వేసి, మరికొందరికి అయితే పథకం ఊసే లేదన్నారు.మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఫ్రీ బస్సు అమలు చేస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారని చంద్రబాబు తాను సేఫ్ డ్రైవర్ గా చెప్పుకుంటూ, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఫ్రీ బస్సు మహిళలకు చంద్రన్న ఇచ్చిన హక్కుగా చెప్పమన్నారు. అదే చంద్రబాబు నేడు అన్ని బస్సులు కాదని కొన్ని బస్సుల్లోనే ఫ్రీ అంటూ చెప్పటం చూసి మహిళలు విస్తుపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12వేల బస్సులు ఉంటే అందులో సగం బస్సులు మాత్రమే అంటే 6వేల బస్సుల్లో మాత్రమే ఉచిత బస్సు సదుపాయాన్ని మహిళలకు వర్తింపజేశారు. ఫ్రీ బస్సు కోసం ఏర్పాటు చేసిన బస్సులు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, సిటీ మెట్రో, ఎక్స్‌ప్రెస్ మాత్రమేనని అన్నారు. వీటిలో ఎక్కడి వరకు మహిళలు ప్రయాణించగలరో కూటమి నేతల నుండి సరైన సమాధానం వెలువడడం లేదన్నారు. జిల్లా పరిధిని కూడా దాటని బస్సు సర్వీసులను పెట్టి ఒక చోటు నుండి మరో చోటుకు వెళ్లలేని ఫ్రీ బస్సు పథకం అమలు చేయడం చూస్తుంటే ఇది కూడా పథకమేనని అనుమానం కలుగుతుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఫ్రీగా బస్సులో ప్రయాణం చేయవచ్చని కూటమి నేతలు ప్రచారం ఊదరగొట్టారు. కూటమి ప్రభుత్వానికి ఓటు వేస్తే, అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చని, తమ మొక్కులు తీర్చుకోవచ్చని మహిళలను ప్రలోభపెట్టారు. గత ఆగస్టు 15న ఫ్రీ బస్సు పథకం అమలు చేస్తున్నారంటూ, కొంత మంది కూటమి నేతలు సోషల్ మీడియాలో పోస్టర్లు పెట్టారని, కూటమి నేతల ప్రచారం చూసి ఫ్రీ బస్సు ఎక్కేందుకు వెళ్లితే, మహిళలను దింపేసిన పరిస్థితి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, 14నెలలు గడిచిన తర్వాత అమలు చేస్తున్న ఫ్రీ బస్సు పథకం ద్వారా జిల్లాలు కూడా దాటని బస్సుల్లో మహిళలు ఎలా మొక్కులు తీర్చుకోవాలో కూటమి నేతలే సమాధానం చెప్పాలని కోరారు. చంద్రబాబు ప్రతి ఇంట్లో దీపం పథకం ద్వారా దీపం పెడుతానన్నారు. కూటమి ప్రభుత్వంలో కరెంట్ బిల్లుల దెబ్బకు ఉన్న దీపం ఆపుకొని జీవిస్తున్నారు. ఆడ బిడ్డ నిధి పథకం అమలు చేసేందుకు ఎలా ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్మాలో కూటమి నేతలు ఆలోచన చేస్తున్నట్లున్నారు.

కూటమి నేతలకు తమ కార్యక్రమాలు చేసుకునేందుకు నిధులు ఉన్నాయి గానీ, మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిధులు లేవని అంటున్నారు. 2019 ఎన్నికల ముందు రాష్ట్రంలో మద్యం దుకాణాలు, బెల్టు షాపుల ద్వారా మద్యం పుష్కలంగా దొరుకుతూ వచ్చిందని, మద్యం తాగి, ప్రాణాలు కోల్పోయి ఎంతో మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయని వివరించారు. జగన్మోహన్ రెడ్డి మద్యపాన నిషేధం ద్వారా 2019-24లో మద్యం అమ్మకాలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. మహిళలకు అన్యాయాలు, అత్యాచారాలు జరగకూడదని రాష్ట్రంలో బెల్టుషాపులు లేకుండా చేశారని కూటమి ప్రభుత్వం పర్మిట్ రూమ్‌లకు పర్మిషన్లు ఇచ్చి, విచ్చలవిడిగా మద్యం అమ్మకాలకు దారులు తెరిచారు. కూటమి ప్రభుత్వానికి డబ్బులు వస్తే చాలు, ప్రజల ఆరోగ్యం ఏమైనా ఫర్వాలేదు, ఆడబిడ్డల మానాలతో ఆటలాడుకున్న మాకు అవసరం లేదన్నట్టు ఉందన్నారు. మహిళలకు అన్యాయం చేస్తే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందు నిలబడి పోరుబాట పట్టి, కూటమి ప్రభుత్వపు మహిళా వ్యతిరేక కార్యక్రమాలను అడ్డుకుంటామని చెప్పారు. సమావేశంలో నెల్లూరు జిల్లా వైసిపి మహిళ అధ్యక్షురాలు సునంద రెడ్డి, వెంకట జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు ఇళ్లను కూలిస్తే చూస్తూ ఊరుకోం.. : సీఐటీయు, సీపీఎం

**సైదాపూరం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం చీకవోలు పంచాయతీ పరిధిలో గిరిజన సంఘాల జేఏసీ, ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అయితే గత పది రోజుల నుండి చీకవోలు పంచాయతీ పరిధిలో గల గిరిజన కాలనీ వాసులను ప్రభుత్వ అధికారులు కాలనీలో నివసిస్తున్నటువంటి 80ఇళ్లు తొలగిస్తామని మీరు ఉండేది చెరువు పోరంబోకు భూమి అని అందువలన ఆ ఇళ్లను తొలగిస్తామని దండోర వేయించడం. పై కాలనీలో నివసిస్తున్న అటువంటి గిరిజనులు భయాందోళనకు గురై ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్న తరుణంలో సిపిఎం, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘాల జేఏసీ, ఆల్ ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకులని కలిసి వారి గోడు విన్నవించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దాదాపు 50 సంవత్సరాలు నుండి నివసిస్తున్నటువంటి గిరిజన ఇల్లను తొలగించాలన్న అధికారుల నిర్ణయాలపై సిఐటియు నాయకులు సిపిఎం నాయకులు కలిసి గిరిజనులకు అండగా నిలుస్తామని సుమారు 80కుటుంబాలు కలిగిన ఇళ్లను ఎన్నో ఏళ్లగా అక్కడ నివసిస్తున్నటువంటి గిరిజనులకు 1999 లో అప్పటి ప్రభుత్వం అప్పటి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో చెరువు పోరంబోకు అని తెలిసినప్పటికీ అక్కడ నివసిస్తున్నటువంటి ఆదివాసులకు అప్పటి ప్రభుత్వం వారికి ఇళ్లకు పట్టాలిచి ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను శాంక్షన్ చేయించి ఆ ఆదివాసి కాలనీకు సంబంధించి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలు సిమెంట్ రోడ్లు సిసి రోడ్లు అంగన్వాడి స్కూలు దేవాలయాలు కరెంటు తో కూడిన వీధి దీపాలు ప్రభుత్వం ద్వారానే అనేక విధాలుగా సంక్షేమ పథకాలు గత ప్రభుత్వాలన్నీ కూడా వారికి సహకరించి నిర్మించుకోవడానికి సహకరించినటువంటి ప్రభుత్వాలు ఈరోజు ఆదివాసులు నివసిస్తున్నటువంటి భూమి చెరువు పోరంబోకు భూమిగా ఈనాడు తెలిసిందా అని ప్రజాసంఘాలు మండిపడ్డాయి. దరిదాపు 80 కుటుంబాలు 400 మంది జనాభాతో కూడిన ఇళ్లను కేవలం భూస్వాముల స్వార్థపరులతో జరుగుతున్నటువంటి కక్షపూరితమైన వ్యవహార శైలిగా బహిరంగంగా తెలుస్తున్నప్పటికీ అధికారులు సైతం అటువంటి వారికే సహకరిస్తున్నారని గిరిజనులు ఎరుకలు, అంటేనే చులకన భావంతో చూడడం సవాబు కాదన్నారుఇట్ట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆదివాసులు అంటేనే చెట్టు పుట్ట కింద ఉంటూ జీవనం సాగించే ఆ నవాయితీ ఉందని తెలిపారు. 80 ఇల్లు కలిగిన 400 మంది జనాభాతో ఉన్నపలంగా ఖాళీ చేయాలంటే వారందరూ ఎక్కడికి పోవాలని ఒక చిన్న ఇల్లు కట్టుకోవాలంటేనే ఆదివాసులకు ఎంతో కష్టమైన పని కనీసం ప్రభుత్వ అధికారులు నోటీసులు ఇచ్చే ముందు 80మంది కుటుంబ సభ్యులను 400 జనాభాతో కూడిన వారిని ఎక్కడికి పంపించాలి? వీరి పరిస్థితి ఏంది అనే ఆలోచన కూడా లేకుండా ప్రభుత్వం నివసిస్తున్నటువంటి




ప్రాంతాలలో ప్రభుత్వ భవనాలు గాని ఇతర కర్మాగారాలు గాని రోడ్లు గాని వస్తున్నాయా ఎందువల్ల ఈ ఇండ్లను ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అధికారులు సైతం ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆదివాసులో ఇళ్ల స్థలాలను ఖాళీ చేసే ముందు ఆదివాసులకు ప్రభుత్వం ఉండడానికి కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయవలసిన అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న శైలి కనబడుతుందని నిరుపేదలు అమాయకులు అయినటువంటి గిరిజన ఆదివాసులకు ఎటుపోవాలో తెలియని పరిస్థితుల్లో భయభ్రాంతులకు గురవుతున్నారని గజ్జల చెన్నకేశవులు, బి.మధు తెలిపారు. చెరువు పోరంబోకు అంటున్నారే తప్ప ఆ చెరువు కింద ఉన్నటువంటి ఆయకట్టు 18 ఎకరాలు కంటే ఎక్కువ ఏం లేదని ఆ 18ఎకరాలు చూపుతూ చెరువు పోరంబోకు అని తెలుపుతూ 80 కుటుంబాలు 400 జనాభా అని దృష్టిలో పెట్టుకోకుండా తొలగించడానికి అధికారులు సైతం సన్న సిద్ధం చేస్తున్నారని ఇళ్లను కూల్చే విధానం మానుకోక పోతే ఆదివాసులకు అండగా నిలిచి మరింత ఉద్యమిస్తామని ప్రజా సంఘాలు తరఫున మరింత ఉధృతం చేస్తామని దేనికైనా ఎనకాడ బొమ్మని అల్లాడి గోపాల్ సిపిఎం నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు, సిఐటియు నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు పంచేటి శ్రీనివాసులు, తెలిపారు.

# ఆత్మకూరులో అనాదిగా మొక్కలు నాటడం ఆర్భాటపు ప్రకటనలకే పరిమితం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దశాబ్దాలతరబడి ఆత్మకూరు ప్రాంతంలో గమనిస్తుంటే మొక్కలు నాటడం ప్రచారార్భాటంగా, ప్రహసనంగా, మొక్కుబడిగా, ఫోటోలకు ఫోజులకే పరిమితంగా కన్పిస్తోంది. ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, నీరు–చెట్టు, పచ్చదనంపారిశుధ్యం, స్వచ్ఛతహీసేవ తదితర కార్యక్రమాలు ప్రకటించిన వెంటనే అధికారులు, రాజకీయనాయకులు, స్వచ్ఛందసంఘాల ప్రతినిధులు ఏదో ఒకచోట నాలుగు మొక్కలునాటడం, ఫోటోలకు ఫోజులివ్వడం, ఆర్భాటపు ప్రసంగాలు చేయడం తదితర తంతుగా సాగుతోంది. ఇక అటవీ, సామాజిక అటవీశాఖల పరిస్థితి చూస్తుంటే అవసరమైనవారికి నాలుగు మొక్కలు ఇవ్వడం తప్ప శాఖాపరంగా మొక్కలు నాటుతున్న దాఖలాలే కానరావడం లేదు. మొక్కలు విరివిగా నాటిపెంచాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని, మొక్కలు అధికంగా నాటితేనే పర్యావరణం పరిరక్షించబడుతుందని, వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని, సకాలంలో వర్షాలు కురుస్తాయని, ఓజోన్‌పొర దెబ్బతినకుండా ఉంటుందని గంభీరోపన్యాసాలు ఇస్తుంటారు. నాలుగు మొక్కలు మొక్కుబడిగా నాటుతుంటారు. వాటి ఆలనాపాలనా కూడా చూసే పరిస్థితి కానరాదు. ఒక్కో కార్య క్రమం ప్రకటించిన సమయంలో వేలాది మొక్కలు నాటాలన్నది లక్ష్యంగా చెబుతుం టారు. కార్యాలయాలు, విద్యాసంస్థలు, రోడ్లు వెంబడి, అవకాశం ఉన్నయోట్లంతా విరివిగా మొక్కలు నాటాలని అధికారులు,



ప్రజాప్రతినిధులు, రాజకాయనాయకులు పిలుపునిస్తుంటారు. కానీ ఆ పిలుపు నందుకొని ఎవరూ మొక్కలు నాటిని పరిస్థితే కానరావడం లేదు. చెట్లు పెంచేం దుకు ప్రత్యేంగా అనాదిగా సామాజిక అటవీ విభాగం ఉంది. గతంలో వనసంరక్షణసమితులు ఏర్పాటు చేసి అటవీప్రాంతాల్లో మొక్కలను నాటుతుండేవారు. క్రమీణా ఆ వివిఎస్‌ఎస్‌లు కూడా కనుమరుగయ్యాయి. అక్కడక్కడా చెట్లను నరికివేయడం మాత్రం కన్పిస్తుంటుంది. ఎంతకాలంనుండో పెరిగిన మొక్కలను సునాయాసంగా నరికివేస్తుంటారు. మొక్కలను నాటి ఆ నరికిన చెట్ల స్థాయికి తెచ్చే ప్రయత్నాలు మాత్రం కానరావడం లేదు. మొక్కలు నాటే కార్యక్రమం అంటే తూతూమంత్రంగా సాగుతుందేతప్ప చిత్తశుద్ధిగా చెబుతున్న లక్ష్యాల మేరకు మొక్కలు నాటేపరిస్థితి కానరావడం లేదు. మరి ఏదేని మార్పు లభిస్తుందేమో చూడాల్సి ఉంది.

# హాస్పిటల్స్, ల్యాబ్‌లను తనిఖీ చేసిన వైద్యాధికారిణి







**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్యా,ఆరోగ్యశాఖాధికారిణి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలోని పలు వైద్యాశాలలను, ల్యాబ్‌లను శనివారం స్థానిక అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి షేక్ అస్మా తనిఖీలు నిర్వహించారు. స్థానిక అభిరామ్‌మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, శ్రీవారిహాస్పిటల్, డాక్టర్ ఆదిశేషయ్య చిన్నపిల్లల వైద్యశాల, డాక్టర్ అనంత్ చిన్నపిల్లల వైద్యశాల, డాక్టర్ ప్రవీణ్‌వైద్యశాల, నిత్య డయాగ్నస్టిక్ సెంటర్, అపోలో ల్యాబ్‌లను ఆమె తనిఖీ చేశారు. ఆయా హాస్పిటల్స్‌కు, ల్యాబ్‌లకు రిజిస్ట్రేషన్ ఉందాలేదా, పొల్యుషన్‌సర్టిఫికేట్ ఉందా, ఫైర్‌కు సబంబధించిన నియంత్రణ యంత్రాలున్నాయా, రక్తపరిక్షలకు అనువుగా ఉన్నాయా తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. మందులషాపులను కూడా తనిఖీ చేశారు. ఆయా హాస్పిటల్స్‌లో రోగులతో ఆమె మాట్టాడారు. హాస్పిటల్స్ సిబ్బందితో కూడా డాక్టర్ అస్మా మాట్లాడారు. అత్యవసరమందులున్నాయా లేదా అని కూడా ఆమె పరిశీలించారు. అన్నివ్యాధులకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆమె సూచించారు. గడువు ముగిసిన మందులుంటే వెంటనే డిస్కార్డ్ చేయాలని ఆమె సూచించారు. హాస్పిటల్ పరిసరాలు, మరుగుదొడ్లు, కాన్సులగదులు, ఆపరేషన్ థియేటర్లు పరిశీలించిన డాక్టర్ అస్మా వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించాలని, ల్యాబ్‌లకు సంబంధించి రేట్లు డిస్‌ప్లే చేయాలని ఆమె సూచించారు. హాస్పిటల్స్‌కు వచ్చే రోగులకు అన్నివసతులు కల్పించాలని, త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అత్యవసర వార్డులోని రోగులతో కూడా మాట్లాడారు. అత్యవసర సమయాల్లో వెంటనే 108 వాహనానికి ఫోన్‌చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఈవో సిద్దం సుధాకర్, టిబిల్యాబ్‌టెక్నిషియన్ ఏ.సుధాకర్, ఎంపిహెచ్‌ఏ(ఎం) జి.రవీంద్రారెడ్డి, ఆయా హాస్పిటల్స్ అధినేతలు, సిబ్బంది, ల్యాబ్‌ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో విద్యాలయాలకు రూ.1.06కోట్ల నిధులు మంజూరు

## మంత్రి ఆనం కృషి ఫలితం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు విద్యాసంస్థల అభివృద్ధికి రూ.1.06కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఆయా గ్రామాల ప్రజలు రాష్ట్ర దేవా దాయశాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి దృష్టికి వివిధ పర్యటనల సందర్భంగా తీసు కెళ్ళారు. ఆయన రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌బాబు దృష్టికి తీసుకెళ్ళి ప్రత్యేక శ్రద్ధతో కృషిచేయగా మంత్రి లోకేష్ నిధులను మంజూరు చేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలకు శాఖలవారీగా భారీగా నిధులు మంజూరు చేయిస్తున్న మంత్రి రామ నారాయణరెడ్డి ఇటీవల దాదాపు 100కుగా పైగా దేవాలయాలకు 5లక్షలరూపాయల వంతున నిధులు మంజూరు, అర్చకులకు నెలకు 10వేల రూపాయలవంతున వేతనాలను పెంపు చేసిన విషయం తెల్సిందే. తాజాగా ఆత్మకూరు నియోజ కవర్గంలోని 8పాఠశాలల మౌళిక వసతుల కల్పనకు గాను 106 లక్షలరూపాయల నిధులను మంత్రి లోకేష్‌ద్వారా మంజూరు చేయించారు. మెట్టప్రాంత అభివృద్ధి, ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా మంత్రి ఆనం నిధులను అధికంగా మంజూరు చేయిస్తున్నారు. తాజాగా మర్రిపాడు మండలం నందవరంలోని ఏపీ మాడల్ స్కూల్‌కు 15లక్షల రూపాయలు, ఏఎస్ పేట మండల కేంద్రంలోని ఏపిమాడల్ స్కూల్ కు 15లక్షల రూపాయలు, మర్రిపాడు మండలం పల్లిపాడు ప్రాథమిక పాఠశాలకు 13.05 లక్షల రూపాయలు, అనంతసాగరం ప్రాథమిక పాఠశాల (ఎస్‌సి)కు 8.05లక్షల రూపాయలు, ఏఎస్‌పేట ఎంపిపి పాఠశాల (హిందూ)కు 5.9లక్షల రూపాయలు, చేజర్ల మెయిన్ పాఠశాలకు 3లక్షల రూపాయలు, ఆత్మకూరు పట్టణంలోని వెస్ట్‌ప్రాథమిక పాఠశాలకు 35.20లక్షల రూపాయలు, మర్రిపాడు హెచ్ డబ్ల్యు పాఠశాలకు 11.05లక్షల రూపాయల వంతున మొత్తం 106లక్షల రూపాయలను మంజూరు చేయించారు. నిధులు మంజూరుకు కృషిచేసిన మంత్రి నారాలోకేష్‌కు, మంజూరుకు కృషి చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు, పాఠశాలల కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నారాయణ స్కూల్లో వినూత్న రీతిలో వృక్షా బంధన్ కార్యక్రమం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** మొక్కలను నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా అన్నారు. నెల్లూరులోని ధనలక్ష్మిపురం నందు గల నారాయణ సీబీఎస్సీ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం వినూత్న రీతిలో జరిగిన వృక్షాబంధన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మొక్కలకు రక్షాబంధన్ రాఖీలు కట్టించి మొక్కలకు నీళ్లు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన అవసరం అన్నారు. అన్న చెల్లెలు, అక్క తమ్ముళ్ల బంధాలతో ముడి పెడుతూ నేడు నారాయణ స్కూల్ యాజమాన్యం మొక్కలకు రాఖీలు కట్టి వృక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏజీఎం రవివర్మ మాట్లాడుతూ.. నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సూచనల మేరకు విద్యార్థుల్లో పర్యావరణ పై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. నేడు రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని విద్యార్థులు వృక్షాబంధన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ వారి తల్లిదండ్రులు దూర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ పండుగల విశిష్టతను తెలియజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. నారాయణ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చదువుతోపాటు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అవసరమైన మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాట్వా నేతల నూతన గృహప్రవేశంలో నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఏపికాట్వా సభ్యులైన సున్నా శోభన్‌బాబు-ధనలక్ష్మి దంపతులు నూతనంగా గృహప్రవేశం చేయగా ఏపికాట్వా నాయకులు హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు వారికి జ్ఞాపికలు అందజేశారు. శోభన్‌బాబు-ధనలక్ష్మి దంపతులు పామూరులో నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించగా ఏపికాట్వా జిల్లా, నియోజకవర్గాల నాయకులు హాజరయ్యారు. ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ కోశాధికారి సున్నాదామోదర్‌రావు, హేమలత, ప్రధానకార్యదర్శి గాండ్ల బాలవెంగయ్య, జిల్లా కార్యదర్శి నర్శంశెట్టి శ్రీనివాసులు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఆకుల మాల్యాద్రి, కార్యదర్శి పేదపాటి మాల్యాద్రి, తదితరులు పాల్గొని శోభన్‌బాబు-ధనలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు దోర్నాల వెంకటరామ్మోహన్‌లు కూడా శోభన్‌బాబు-ధనలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి ఆనం ఇంట రాఖీపండుగ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రదేవాదాయశాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఇంట శనివారం రాఖీపండుగ నిర్వహించారు. హైదరాబాదు లోని జూబ్లీహిల్స్‌లోని తమ స్వగృహంలో ఆయన కుమారుడు ఆనం శుభకర్‌రెడ్డికి సోదరి లీలాకైవల్యారెడ్డి రాఖీకట్టి "నువ్వు ఎల్లపుడు నాకు అండగా రక్షణగా ఉండాలి' అని పవిత్రవాగ్దానం పొందారు. శుభకర్‌రెడ్డి తనచెల్లికి ఆశీర్వాదం అందిస్తూ నువ్వు సుఖ సంతోషాలతో విజయాలతో నిండిన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## ఆనంకి రాఖీ కట్టిన వైసీపీ మహిళా నాయకురాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాఖీ పౌర్ణమి సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డికి రూరల్ నియోజకవర్గ మహిళ నాయకురాలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడి విభాగ కార్యదర్శి వెంకట్ జ్యోతి, నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ సునంద, నెల్లూరు జిల్లా అంగన్వాడి విభాగ అధ్యక్షురాలు లావణ్య, నెల్లూరు రూరల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మహిళా నాయకురాలు మైధిలి, భారతి, హైమ తదితరులు పాల్గొన్నారు.

# మూన్నాళ్ళ ముచ్చటగా ప్రజలకు చౌకగా బియ్యం, కందిపప్పు సరఫరా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఏడునెలల క్రితం ధరలనియంత్రణలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు చౌకగా బియ్యం, కందిపప్పులను అందించేలా సరికొత్త నిర్ణయం తీసుకొంది. ఈమేరకు ఆత్మకూరులోని శ్రీ సింహాద్రిమెగాస్టోర్ వద్ద చౌకధరల సరుకుల పంపిణీని అప్పటి స్థానిక ఆర్డీవో కె.మధులత ప్రారంభించారు. అప్పటిఆర్డీవో మధులత, తహశీల్దారు శివనాగిరెడ్డి, మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి, సివిస్ డిప్యుటీతహశీల్దారు తదితరులు ప్రజలకు బియ్యం, కందిపప్పులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆర్డీవో మధులత మాట్లాడుతూ రాష్ట్రంలో ధరలనియంత్రణలో భాగంగా వినియోగదారుల వ్యవహారములు, ఆహార, పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌరసరఫరాల కమీషనర్, మేనేజింగ్ డైరెక్టర్ల సమక్షంలో ఈనెల8వతేదీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైస్‌మిల్లర్లు, పప్పుధాన్యాల మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, అనుబంధసంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపారని పేర్కొన్నారు. దేశవాళీకందిపప్పు ఒక కెజి మార్కెట్లో 181 రూపాయలుండగా వినియోగదారులకు 160రూపాయలకే అందించేలా, నాణ్యమైనస్టీమ్ బియ్యం (బిపిటిరకం)కెజి ధర మార్కెట్లో దాదాపు56రూపాయలుండగా 49రూపాయలకే అందించేలా, నాణ్యమైన రా బియ్యం కెజి మార్కోట్‌ధర 52.40రూపాయలుకాగా 48రూపాయలకే అందించేలా, ఈ బియ్యం, కందిపప్పులను ప్రత్యేక కౌంటర్లద్వారా అందించేలా నిర్ణయించారని ఆర్డీవో పేర్కొన్నారు. ఈమేరకు ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీడిపో ఎదుట ఉన్న సింహాద్రిమెగామార్ట్‌లో వినియోగదారుల సౌకర్యార్థం శనివారం ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించామని మధులత వెల్లడించారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కాగా బియ్యం నాశిరకంవి అని, కందిపప్పు ధర మార్కెట్లో ఉన్నవిధంగా ఉండటంతో క్రమీణా జనాలు వాటిని తీసుకునేందుకు ఇష్టపడలేదు. ఎవరూ రాకపోవడంతో ఈ కార్యక్రమం నిలిపివేశారు. ప్రభుత్వం ఏదేని కార్యక్రమం అమలుచేసేసమయంలో నిర్ణీత లక్ష్యాలు, నాణ్యత సక్రమంగా ఉండేలా, ప్రజలకు లాభసాటిగా, ప్రయోజనకరంగా ఉండేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** గ్రామ రెవిన్యూ సహాయకులకు పే స్కేల్ అమలు చేయాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు వి.లచ్చయ్య తెలిపారు. శనివారం వింజమూరులోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రామ రెవెన్యూ సహాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలకు కనీస జీతం 26వేలు ఇవ్వాలని నామిని వీఆర్ఏలను వీఆర్ఏలుగా గుర్తించాలని ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్‌మెన్, కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులను వీఆర్ఏలతో భర్తీ చేయాలని అదనపు డ్యూటీలను రద్దు చేయాలని తమ డిమాండ్లను తెలియజేశారు. అంతేకాకుండా తెలుగు రాష్ట్రమైన మన ప్రక్క తెలంగాణలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేస్తూ వారికి తగిన విధంగా ప్రభుత్వపరంగా సౌకర్యాలు కల్పిస్తున్నారని, అదేవిధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీఆర్ఏల సమస్యలను తీరుస్తామని హామీలు ఇచ్చారన్నారు. హామీ మేరకు రానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రజాప్రతినిధులు ఈ అంశంపై చర్చించి తగిన విధంగా న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. అనంతరం మండల వీఆర్ఏల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా బి.సుందరయ్య మండల అధ్యక్షులుగా షేక్ ఖాదర్ బాషా మండల ఉపాధ్యక్షులు ఉప్పరపల్లి పెంచలమ్మ కోశాధికారిగా రాంబాబులను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి జి.ఓబులేషు ఉపాధ్యక్షులు నిజమాల రామయ్య సహాయ కార్యదర్శి యద్దల బాలు ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలపై పోరాడేందుకు ముందు ఉంటామని తెలిపారు ప్రభుత్వాధికారులు న్యాయమైన మా సమస్యలను పరిష్కరించని ఎడల సమ్మెకు సిద్ధం కావలసి వస్తుందని వారు తెలిపారు. కావున ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా నువ్వు స్పందించి వీఆర్ఏల సమస్యలను పరిష్క రించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# విజేతలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం రాఖీ పర్వ దినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని బాలికలు, బాలురకు రాఖీలు కట్టి తమ సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి మాట్లాడుతూ.. శ్రావణపౌర్ణమి పర్వదినం నాడు జరుపుకొనే రాఖీ పండుగ తోబుట్టువుల అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇంటి ఆడపడుచును మహాలక్ష్మి స్వరూపంగా భావించి ఆదరించే సంస్కృతి మనదని, దానికి ఘనమైన నిదర్శనమే రక్షాబం ధనమన్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలను ఇనుమడింపజేసే పండుగలో భారతీయ కుటుంబ వ్యవస్థ ప్రాధాన్యం ప్రకటిత మవుతుందన్నారు. ఆడపిల్లల విషయంలో అన్న దమ్ములు ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలో రక్షాబంధన్ గుర్తుచేస్తుందన్నారు. భార తీయ ధార్మిక గ్రంథాల్లోని వివిధ ఘట్టాలు రాఖీ పండుగ ప్రాశస్త్యానికి నిదర్శనాలుగా నిలుస్తాయ ని వివరించారు. రక్షాధారణలో ఆ జగద్రక్షకుడి రక్షణ దాగి ఉంటుందని, సనాతన ధర్మం ఘోషి స్తోందని చెప్పారు. ఒకసారి దేవేంద్రుడు రాక్షసు లపై యుద్ధానికి సన్నద్ధమవుతున్న సమయంలో ఆయన అర్థాంగి సచీదేవి శ్రీమహావిష్ణువును పూజించి, భర్తకు అభయాన్ని ప్రసాదించాలని వేడుకొని వీరతిలకం దిద్ది రక్ష కట్టి సాగనంపి నట్లు తెలిపారు. ఇంద్రాణి రక్షాకంకణ ప్రభావం తో ఇంద్రుడు దిగ్విజయుడై అమరావతికి తిరిగి వచ్చిన విషయాన్ని ధర్మరాజుకు గుర్తుచేస్తూ, అన్ని అశుభాలు రక్షాబంధనంతో తొలిగిపోతాయని సాక్షాత్తూ శ్రీకృష్ణభగవానుడే చెప్పాడన్నది పురాణ కథనమని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోనిక్స్ కంపెనీ యువతను మోసం చేసింది

- ఆర్మూర్ ఎమ్మెల్యేకి బీజేపీ నేత మిడతల రమేష్ విజ్ఞప్తి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** హైదరాబాదులో 300 మంది యువత చేత పని చేయించుకుని జీతాలు ఇవ్వలేదు. వీరికి తెలియకుండా ఒక్కొక్కరి పేరు మీద మూడు లక్షల రూపాయలు బ్యాంకు లోన్ క్రియేట్ చేసింది. ఆ డబ్బులను సోనిక్స్ యాజమాన్యం మళ్లించుకొని యువతను మోసం చేసింది. యాజమాన్యం అందుబాటులో లేదు. పోలీసులు స్పందించడం లేదు. వీరందరికీ బ్యాంకు నోటీసులు వస్తుండడంతో చేయని అప్పుకు బాధ్యత వహించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిధులు మళ్లించుకున్న యాజమాన్యంపై పోలీసులు కేసు నమోదు చేయలేదు. సంబంధం లేని వ్యక్తి మీద కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. వీరికి న్యాయం చేయాలని రాకేష్ రెడ్డిని రమేష్ కోరారు.

## భగత్ సింగ్ కాలనీలో దూదేకుల గడప గడప కార్యక్రమం : జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గడప గడప దూదేకుల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు లోని భగత్ సింగ్ కాలనీలో ఉన్న దూదేకుల కులస్తుల ఇంటికి జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ వెళ్లి, వారి సమస్యలు, వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను మా దృష్టికి తీసుకొని రావడం జరిగింది. అలాగే షేక్ రసూల్ అనే అతనికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని, దానికి సంబంధించిన ఆర్థిక సహాయం ఇంకా 30వేల రూపాయలు రావాలని తెలియజేశారు. ఈ విషయం వైద్య అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రతి ఇంటికి వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సలీమ్, ప్రధాన కార్యదర్శి మీరా సాహెబ్‌లు స్థానిక దూదేకుల సోదరులు, జైనుల్లా, ఇమామ్ ఖాసీం, కరీమా తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ ల్యాబ్‌లు తనిఖీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని వివిధ ప్రైవేట్ హాస్పిటల్లో ఉన్న ల్యాబ్‌లను నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టిబి అధికారి డాక్టర్ ఎస్.కె ఖాదర వల్లి సాధారణ తనిఖీలు భాగంగా శనివారం గని డెంటల్ కేర్ హాస్పిటల్, డాక్టర్ హెచ్‌ఆర్ స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్, సాయి రామ్ మెటర్నిటీ అండ్ కిడ్నీ సెంటర్, అనిల్ డయాబెటిస్ సెంటర్ డాక్టర్ ఎం.ఆదినారాయణ రెడ్డి ఇఎన్టి హాస్పిటల్, ఉమా మహేష్ న్యూరో సెంటర్‌లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా లెప్రసి ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదరవల్లి మాట్లాడుతూ.. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ల్యాబ్స్, ఫార్మ సీలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఫైర్ సేఫ్టీ మెజర్స్, బయో మెడి కల్ వేస్ట్ మేనేజ్మెంట్ లకు సంబంధించిన సర్టిఫికెట్లను వెరిఫై చేయడం జరిగింది. అంతేకాకుండా ప్రతి ఒక్క ప్రైవేట్ హాస్పటల్ కూడా ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు అందించే విధంగా ఉండాలని అన్ని హాస్పిటల్స్ సరియైన రికార్డులను మెయింటైన్ చేయాలని హాస్పిటల్ యాజమాన్యానికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పబ్లిక్ ప్రైవేట్ మిక్స్ కోఆర్డినేటర్ పి.హరీష్, భవ్య డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కే.తులసీరామ్, టిబి కోఆర్డినేటర్ జి.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్‌లో ఘనంగా రాఖీ వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటిలో పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖలో ఉన్న ఎంఎస్ఆర్ స్పాస్టిక్స్ సెంటర్ నందు రక్షా బంధన్ సందర్భంగా అడ్వైసర్ దాసరి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన శనివారం పిల్లల చేత రాఖీ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా దాసరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. రక్షా బంధన్ అంటే కేవలం అన్న చెల్లెలు, అక్క తమ్ముడు కట్టే రాఖీ కాదని జీవితంలో ఏ సందర్భములో ఐనా తన సోదరికి అండగా వుంటూ ధైర్యాని ఇస్తూ తనకి తోడుగా వుంటూ ప్రతిజ్ఞ చేసేదే రక్షా బంధన్ అని, మన సంస్కృతిలో భాగంగా మానవ సంబంధాల మధ్య ప్రేమ ఆప్యాయతలు పెంపొందించేదిగా పెద్దవారు చిన్నవారికి ఈ సంస్కృతిని అందిస్తూ అందరూ అమలుపరిచే విధంగా ముందు తరాలకు తీసుకెళ్లే విధంగా మెలగాలని మనం మన చుట్టూ ఉన్న వారందరినీ మన కుటుంబ సభ్యులుగా భావించి అందరితో అభిమానంగా ఉండాలని, దానివల్ల సమాజంలో మంచి మార్పును తీసుకురావడంలో అందరం భాగస్వామ్యం కావాలని తెలియచేస్తూ పిల్లలకి పండ్లు, పాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, ఏడుకొండలు, అఖిల్, స్పా సెంటర్ ఉపాద్యాయులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో రక్షాబంధన్ వేడుకలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని రక్షాబంధన్ వేడుకలు శనివారం గ్రామ గ్రామాన అన్నా,అక్క, తమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నా చెల్లి, అక్క తమ్ముడు స్వీట్ తినిపించి చేతికి రాఖీ కట్టారు. పెళ్లిళ్లై మెట్టినిల్లుకు వెళ్లిపోయిన, అక్కలకు, చెల్లెళ్లకు, అన్నా, తమ్ముళ్లు వెళ్లి రాఖీలు కట్టారు.

# 2029 నాటికి పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పని చేద్దాం

## తమది పేదల ప్రభుత్వం : సీఎం చంద్రబాబు








**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శనివారం సాయంత్రం నెల్లూరు 54వ డివిజన్ భగత్‌సింగ్ కాలనీలో పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబునాయుడు అమరావతి నుంచి వర్చువల్‌గా వీక్షించారు. ఈ కార్యక్రమానికి భగత్‌సింగ్ కాలనీ నుంచి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్‌అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం సమక్షంలో మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ఇద్దరు మహిళలకు పట్టాలను పంపిణీ చేయగా, సచివాలయాల సిబ్బంది మిగిలిన మహిళలకు పట్టాలు అందించారు. థ్యాంక్యూ సీఎం సార్, థ్యాంక్యూ నారాయణ సార్ అంటూ లబ్ధిదారులు ప్లకార్డులు, పట్టాలు చూపిస్తూ తమ ఆనందాన్ని సీఎంతో పంచుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు భగత్‌సింగ్‌కాలనీ ప్రజలనుద్దేశించి వర్చువల్‌గా మాట్లాడారు. భగత్‌సింగ్ కాలనీ ప్రజల ఇంటి పట్టాల సమస్యను మంత్రి నారాయణ తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. సుమారు 40 సంవత్సరాలుగా పట్టాలు లేకుండా పేదలు పడుతున్న ఇబ్బందులను మంత్రి నారాయణ వివరించిన వెంటనే కేబినెట్ ఆమోదంతో పట్టాల పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు సీఎం చెప్పారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి నారాయణ సమర్ధవంతంగా నిర్వహించారని కొనియాడారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సూపర్‌సిక్స్ హామీలను అమలుచేస్తున్నామన్నారు. పెద్దఎత్తున సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్నామని, వృద్ధులకు 4వేలు, దివ్యాంగులకు 6వేలు, కిడ్నీవ్యాధిగ్రస్తులకు రూ.10వేలు, మంచానికే పరిమితమైనవారికి రూ.15వేలు పింఛన్లను ఇచ్చినమాట ప్రకారం క్రమంతప్పకుండా అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 64లక్షల మందికి రూ.33వేల కోట్లను పింఛన్లకు ఖర్చు చేస్తున్నట్లు సీఎం వివరించారు. అలాగే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అందించామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుచేసినట్లు చెప్పారు. దీపం గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామన్నారు. అన్నాక్యాంటీన్ల తిరిగి ప్రారంభించి పేదల ఆకలితీరుస్తున్నట్లు చెప్పారు. ఈనెల 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణహామీని నెరవేర్చనున్నట్లు చెప్పారు. సమాజంలో ఆర్థిక అసమానతలు రూపుమాపి పేదలకు అండగా నిలిచేందుకు పి4 కార్యక్రమాన్ని అమలుచేస్తున్నామని, సుమారు 15లక్షల బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వాలనే సంకల్పంతో ఈనెల 19న ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు సీఎం చెప్పారు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలుచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. భగత్‌సింగ్‌కాలనీవాసుల చిరకాలకోరికను నేరవేర్చిన సీఎంకు భగత్‌సింగ్‌కాలనీ నిరుపేదల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో భగత్‌సింగ్ కాలనీ వాసులకు పట్టాలు ఇస్తామని ఇవ్వలేదని, ఎన్నికలకు మూడునెలల ముందు పట్టాలిచ్చారని, అవి బ్యాంకులకు తీసుకెళితే బ్యాంకువారు చెల్లవని చెప్పిన విషయాన్ని మంత్రి నారాయణ సీఎంకు వివరించారు. ఈ సమస్యను మీ దృష్టికి తీసుకురాగా, తమరి ఆదేశాల మేరకు ప్రభుత్వంలోని ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. 1430మందికి పట్టాలివ్వాల్సి ఉండగా తొలివిడతలో 633మందికి పట్టాలు ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. మిగిలినవారికి కూడా త్వరలోనే పట్టాలిస్తామన్నారు. అలాగే నెల్లూరులో చాలామంది ప్రభుత్వ స్థలాల్లో వుంటూ పట్టాలు కావాలని, తమరి దృష్టికి తీసుకెళ్లమని కోరారన్నారు. వారందరికీ కూడా తమరి ఆదేశాల మేరకు కోర్టు సమస్యలు లేని భూములకు పట్టాలిచ్చేందుకు చర్యలు తీసుకుంటామని నారాయణ స్పష్టం చేశారు. తొలుత షబిహా, మస్తానమ్మ అనే భగత్‌సింగ్‌కాలనీ మహిళలతో సీఎం వర్చువల్‌గా మాట్లాడారు. వారు పొందుతున్న ప్రభుత్వ పథకాలను, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. తమకు పట్టాలిచ్చి తమ కలను నెరవేర్చిన సీఎంకు, మంత్రి నారాయణకు మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమకు సూపర్‌సిక్స్ హామీల్కెన పింఛను, తల్లికివందనం, ఉచిత గ్యాస్‌సిలిండర్ వంటి పథకాలు అందాయని వారు సీఎంకు వివరించారు. అసలు తమ ఇళ్లే పోతాయనుకుని భయంభయంగా గడుపుతున్న తమకు ధ్కెర్యం చెప్పి ఇచ్చిన మాట ప్రకారం పట్టాలు అందించిన సీఎంకి, మంత్రి నారాయణకి జీవితాంతం రుణపడి వుంటామని తమ కృతజ్ఞతలను తెలిపారు. చివరిగా మంత్రి నారాయణ సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, అబ్దుల్ అజీజ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు, భగత్‌సింగ్‌కాలనీ ప్రజలు పాల్గొన్నారు.















# ఆత్మకూరు ఆర్టీసీలో కొత్తబస్సులు రావు

**▸ కొత్తసర్వీసులు లేవు ▸ పట్టణంలోకి రాని బస్సులు, ప్రయాణీకుల అవస్థలు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఆర్టీసీ డిపో క్రమీణా తిరోగమనంవైపు సాగుతుందన్న అభిప్రాయం సర్వత్రా నెలకొంది. ఈ డిపోకు కొత్తగా బస్సులు రావడంలేదు. కొత్తసర్వీసులు కావాలన్న జనాల చిరకాల కోర్కెలు నెరవేరడం లేదు. వివిద డిపోలకు చెందిన బస్సులు ఆత్మకూరు పట్టణంలోకి రావడం లేదు. దాంతో ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బందిపడుతుండగా నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపైన ఉన్న ఆత్మకూరు మండలం కరటంపాడుకుగానీ, మండల కేంద్రమైన మర్రిపాడుకుగానీ, ఆ మండంలోని డి.సి.పల్లికిగానీ, సమీప నియోజకవర్గమైన ఉదయగిరికి గానీ వెళ్ళాలంటే ఆత్మకూరు నుండి బస్సులు లేని పరిస్థితి కొనసాగుతుంది. కర్నూలుమీదుగా హైదరాబాదుకు బస్సు నడపాలని, చెన్నైకు హైటెక్ బస్సు నడపాలని, రాజధాని అమరావతికి బస్సునడపాలని పలువురు పదేపదే కోరినా ఆ కోర్కెలు నేటికీ నెరవేరలేదు. ఈసమస్యలపై ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్మికసంఘాలవారు ఆర్టీసీ అధికారుల దృష్టికి అనేకదపాలు తీసుకెళ్ళి సమస్యల పరిష్కారం కానందున వారు అలసిపోయి మౌనందాల్చారు. మార్చిలో ఆత్మకూరు డిపోకు విచ్చేసిన ఆర్టీసీ రీజనల్ చైర్మెన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డికి ఈ సమస్యలన్నింటిని కార్మికులు, పలువురు నాయకులు, ప్రయాణీకులు వివరించడంతోపాటు వినతిపత్రాలు కూడా సమర్పించారు. పరిశీలిస్తానని ఆయన హామీ ఇచ్చారు. బస్సులు అనేకం ఆత్మకూరు పట్టణానికి రానందున ప్రయాణీకులు 10రూపాయలు, 20రూపాయలు వెచ్చించి ఆటోల్లో నెల్లూరుపాళెంకు చేరుకొని అక్కడనుండి బస్సుల్లో ప్రయాణిస్తుండగా పలువురు ఆటోలనే ఆశ్రయిస్తున్నారు. ఆటోల ప్రయాణం ప్రమాదకరమని ఆర్టీసీవారు చెబుతుంటారు కానీ అందుకుతగిన బస్సులు నడపడంలేదని ప్రయాణీకులు అంటుంటే ఆటోలవలన జనాలు తమ బస్సుల్లో సక్రమంగా ఎక్కనందున నష్టం వస్తుందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. హైదరాబాదుకు గతంలో ఆరు బస్సులు ఆత్మకూరు డిపో నుండి నడుపుతుండేవారు. ప్రస్తుతం ఒక్క బస్సు మాత్రమే నడుపుతున్నారు. అదేమంటే రాబడి లేదని చెబుతున్నారు. ప్రవేటు బస్సులకు ధీటుగా నడపడం, కర్నూలు మీదుగా నడపడం జరిగితే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తారు కదా అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇతర జిల్లాలకు చెందిన కడప, అనంతపురం, జమ్మలమడుగు, బనగానపల్లి, తాడిపత్రి, పుట్టపర్తి, కళ్యాణదుర్గం, మన జిల్లాకు చెందిన నెల్లూరు, ఉదయగిరి, వాకాడు తదితర డిపోల బస్సులు ఆత్మకూరు పట్టణంలోకి రాకుండా బైపాస్ అంటూ నెల్లూరుపాళెం మీదుగా నడుస్తున్నాయి. రాత్రివేళ ప్రయాణీకులు నెల్లూరుపాళెం వద్ద బస్సు దిగి అక్కడ ఆటోలు లేక, జనసంచారంలేక ఆందోళనకు గురి కావడం, అవస్థలుపడడం, వారికోసం వారి బంధువులు నెల్లూరుపాళెంకు వెళ్ళి అక్కడనుండి తమవారిని తీసుకురావాల్సిన పరిస్థితి కొనసాగుతుంది. మన జిల్లా బస్సులు కూడా పట్టణంలోకి రానందున ఉదయగిరి, మర్రిపాడు, కరటంపాడు, డి.సి.పల్లి తదితర ప్రాంతాలకు వెళ్ళాలంటే ఆటోల్లో నెల్లూరుపాళెంకు వెళ్ళి అక్కడ బస్సులెక్కడం వలన సమయం వృధా, అదనపు వ్యయం అవుతుంది.




నెల్లూరుపాళెం నుండి 3కిలోమీటర్లలోని ఆత్మకూరు పట్టణానికి బస్సులు రావాలంటూ అంతగా వారు ఇబ్బందిపడుతుంటే ప్రయాణీకులు ఎన్ని ఇబ్బందులు పడినా పరావలేదని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారా అని సర్వత్రా ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యలపై గతంలో మంత్రి హోదాలో నేటి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని కోరినా ఫలితం లేకపోయింది. ఆత్మకూరు పట్టణం జాతీయరహదారికి 3 కిలోమీటర్లలో ఉండడమే శాపమా, తాము చేసుకున్న పాపమా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలోకి వచ్చేందుకు 10 నిముషాలు సమయం పడుతుందని ఆర్టీసీవారు భావిస్తే ప్రయాణీకులు ఎంతసమయం వృధా చేసుకున్నా, అదనపు భారం మోస్తున్నా పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు. అమరావతి రాజధాని కేంద్రంగా ఉండగా అక్కడకు ఒక్క బస్సునడేపే అవసరం లేదా అని కూడా ప్రశ్నిస్తున్నారు. ఇందనపొదుపు అంటూ ఆత్మకూరు డిపోబస్సుల వేగం పరిమితం చేశారని, అందుకే ఆత్మకూరునుండి నెల్లూరుకు పలు ఆర్టీసీ బస్సులున్నా అనేకమంది నెల్లూరుపాళెంకు వెళ్ళి ఉదయగిరి, ఇతర జిల్లాల బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. ఈసమస్యలను గురించి రెండేళ్ళ క్రితం ఆత్మకూరుకు విచ్చేసిన రవాణాశాఖామంత్రి పినిపేవిశ్వరూప్‌కు అప్పటి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ద్వారా ప్రజలు వినతిపత్రాలు అందజేయగా అతిత్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీలిచ్చి వెళ్ళారు. ఇక అంతేసంగతులు ఆ హామీల మాటే మరిచిపోయారు. ఇక్కడి సమస్యలు అలాగే నిలిచిపోయాయి. ప్రభుత్వరంగ సంస్థ, ప్రభుత్వంలో విలీనమైన సంస్థ కేవలం రాబడిలేదని బస్సులు హైదారాబాదులాంటి నగరాలకు కూడా తగ్గించడం, కొత్త సర్వీసులు ప్రారంభించకపోవడం, పలుమార్గాల్లో సక్రమంగా బస్సులు నడపకపోవడం సబబేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పరోక్షంగా ప్రవేటు బస్సులకు, ఆటోలకు ప్రభుత్వం ఊతమిస్తుందా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మరి ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రభుత్వ పాలకులు ఆత్మకూరులోని ఆర్టీసీ సమస్యలను పరిశీలించి తగిన చర్యలద్వారా సమస్యలు పరిష్కరిస్తారా, కనీసం అన్ని బస్సులు ఆత్మకూరు పట్టణంలోకి వచ్చేలా చేస్తారా, లేక ఆత్మకూరు పట్టణాన్ని జాతీయరహదారిపైకే తరలించమంటారా వేచి చూడాల్సి ఉంది.

# భగత్‌సింగ్ కాలనీ వాసుల చిరకాల కోరికను ప్రభుత్వం తీర్చింది : సీఎం

- **మంత్రి నారాయణ చొరవతో సమస్యకు త్వరగా పరిష్కారం దొరికింది**
- **రాఖీ పండుగ రోజు ఆడబిడ్డలకు పట్టాల పంపిణీ ఎంతో సంతృప్తినిచ్చింది**
- **2029 నాటికి ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను నిజం చేస్తాం**
- **ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
- **నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 633 మందికి పట్టాల పంపిణీలో వర్చువల్‌గా పాల్గొన్న సిఎం చంద్రబాబు**





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్:** తమది పేదల ప్రభుత్వమని, 2029 నాటికి పేదరికం లేని సమాజమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. నెల్లూరు 54వ డివిజన్ భగత్‌సింగ్ కాలనీలో పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబునాయుడు అమరావతి నుంచి వర్చువల్‌గా వీక్షించారు. ఈ కార్యక్రమానికి భగత్‌సింగ్ కాలనీ నుంచి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్‌అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం సమక్షంలో మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ఇద్దరు మహిళలకు పట్టాలను పంపిణీ చేయగా, సచివాలయాల సిబ్బంది మిగిలిన మహిళలకు పట్టాలు అందించారు. థ్యాంక్యూ సీఎం సార్, థ్యాంక్యూ నారాయణ సార్ అంటూ లబ్ధిదారులు ప్లకార్డులు, పట్టాలు చూపిస్తూ తమ ఆనందాన్ని సీఎంతో పంచుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు భగత్‌సింగ్‌కాలనీ ప్రజలనుద్దేశించి వర్చువల్‌గా మాట్లాడారు. భగత్‌సింగ్ కాలనీ ప్రజల ఇంటి పట్టాల సమస్యను మంత్రి నారాయణ తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. సుమారు 40 సంవత్సరాలుగా పట్టాలు లేకుండా పేదలు పడుతున్న ఇబ్బందులను మంత్రి నారాయణ వివరించిన వెంటనే కేబినెట్ ఆమోదంతో పట్టాల పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు సీఎం చెప్పారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి నారాయణ సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సూపర్‌సిక్స్ హామీలను అమలుచేస్తున్నామన్నారు. పెద్దఎత్తున సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్నామని, వృద్ధులకు 4వేలు, దివ్యాంగులకు 6వేలు, కిడ్నీవ్యాధిగ్రస్తులకు రూ.10వేలు, మంచానికే పరిమితమైనవారికి రూ.15వేలు పింఛన్లను ఇచ్చినమాట ప్రకారం క్రమంతప్పకుండా అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 64లక్షల మందికి రూ.33వేల కోట్లను పింఛన్లకు ఖర్చు చేస్తున్నట్లు సీఎం వివరించారు. అలాగే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అందించామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుచేసినట్లు చెప్పారు. దీపం గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామన్నారు. అన్నాక్యాంటీన్ల తిరిగి ప్రారంభించి పేదల ఆకలితీరుస్తున్నట్లు చెప్పారు. ఈనెల 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణహామీని నెరవేర్చనున్నట్లు చెప్పారు. సమాజంలో ఆర్థిక అసమానతలు రూపుమాపి పేదలకు అండగా నిలిచేందుకు పి14 కార్యక్రమాన్ని అమలుచేస్తున్నామని, సుమారు 15లక్షల బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వాలనే సంకల్పంతో ఈనెల 19న ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు సీఎం చెప్పారు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలుచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. భగత్‌సింగ్‌కాలనీవాసుల చిరకాలకోరికను నేరవేర్చిన సీఎంకు భగత్‌సింగ్‌కాలనీ నిరుపేదల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో భగత్‌సింగ్ కాలనీ వాసులకు పట్టాలు ఇస్తామని ఇవ్వలేదని, ఎన్నికలకు మూడునెలల ముందు పట్టాలిచ్చారని, అవి బ్యాంకులకు తీసుకెళితే బ్యాంకువారు చెల్లవని చెప్పిన విషయాన్ని మంత్రి నారాయణ సీఎంకు వివరించారు. ఈ సమస్యను మీ దృష్టికి తీసుకురాగా, తమరి ఆదేశాల మేరకు ప్రభుత్వంలోని ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. 1430మందికి పట్టాలివ్వాల్సి ఉండగా తొలివిడతలో 633మందికి పట్టాలు ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. మిగిలినవారికి కూడా త్వరలోనే పట్టాలిస్తామన్నారు. అలాగే నెల్లూరులో చాలామంది ప్రభుత్వ స్థలాల్లో వుంటూ పట్టాలు కావాలని, తమరి దృష్టికి తీసుకెళ్లమని కోరారన్నారు. వారందరికీ కూడా తమరి ఆదేశాల మేరకు కోర్టు సమస్యలు లేని భూములకు పట్టాలిచ్చేందుకు చర్యలు తీసుకుంటామని నారాయణ స్పష్టం చేశారు. తొలుత షబిహా, మస్తానమ్మ అనే భగత్‌సింగ్‌కాలనీ మహిళలతో సీఎం వర్చువల్‌గా మాట్లాడారు. వారు పొందుతున్న ప్రభుత్వ పథకాలను, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమకు పట్టాలిచ్చి తమ కలను నెరవేర్చిన సీఎంకు, మంత్రి నారాయణకు మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమకు సూపర్‌సిక్స్ హామీల్లోని పింఛను, తల్లికివందనం, ఉచిత గ్యాస్‌సిలిండర్ వంటి పథకాలు అందాయని వారు సీఎంకు వివరించారు. అసలు తమ ఇళ్లే పోతాయనుకుని భయంభయంగా గడుపుతున్న తమకు ధైర్యం చెప్పి ఇచ్చిన మాట ప్రకారం పట్టాలు అందించిన సీఎం గారికి, మంత్రి నారాయణకి జీవితాంతం రుణపడి వుంటామని తమ కృతజ్ఞతలను తెలిపారు. చివరిగా మంత్రి నారాయణ సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, అబ్దుల్ అజీజ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనూష, తహసిల్దార్ షఫీ మాలిక్, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్పర్సన్ అనురాధ, మాజీ డెప్యూటీ విజేతారెడ్డి, 53, 54వ డివిజన్ క్లస్టర్ ఇంఛార్జి జహీర్, నెల్లూరు నగర కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు జమీర్, 54వ డివిజన్ అధ్యక్షులు షాహిద్, యూనిట్ ఇంఛార్జి ఖాదర్ భాష, యువత అధ్యక్షులు ముస్తాక్, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు, భగత్‌సింగ్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ బాబు, పురపాలక శాఖ మాత్యులు పొంగూరు నారాయణ 2024 సార్వత్రిక ఎన్నికలు జరగకముందు స్వర్ణ శోభితమైన అమరావతి రాజధానిలో ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగధనుడు శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తూ ఆయన పేరుతో ఒక స్మృతి వనం, పార్కు, 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నెల రోజుల క్రితం సీఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో మంత్రి పొంగూరు నారాయణ మార్గదర్శకంలో అమరావతి రాజధానిలో 6.8 ఎకరాలు భూమి డాక్యుమెంట్స్‌ను రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ చైర్మన్ డూండి రాకేష్‌కి అందజేయడం జరిగింది. ప్రతి ఒక్క ఆర్యవైశ్య కుటుంబ సభ్యుడు, తెలుగు రాష్ట్రాల ప్రజలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎన్డీఏ కూటమికి ఎల్లప్పుడు మద్దతుగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణని శనివారం నెల్లూరులోని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్యవిభాగం నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు దర్శి హరికృష్ణ, అమరజీవి పొట్టి శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు కోట మధుసూదన్ రావు, ది నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాతా కిషోర్, ఫ్యాన్సీ అండ్ జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మలపెంట మల్లికార్జున, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ కోట గురు బ్రహ్మం మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మెమొంటో అందించి ఘనంగా దుశ్యాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం గుప్తా, దర్శి ప్రకాష్, మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దుగ్గి అశోక్, శ్రీధర్, ధనుంజయ, రమేష్, శ్రావణ చంద్ర, కనమర్లపూడి గోపి, సురేష్, సుమన్, ముస్తాబ్ బాయ్, భాస్కర్, ప్రసాద్, రియాజ్, రమణ, మళ్లీ, పూడమాల రమేష్, పెద్ద బజార్ వాస్తవ్యులు ఆర్ మధు, పి.అరవింద్, పి.సుధా, వై.సుమన్, గ్రంధి సురేష్ దుగ్గి వెంకటేశ్వర్లు, వి.సురేష్, బి.పాండు, వంశీ, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

# ఆకస్మికంగా ప్రైవేట్ హాస్పిటల్స్ తనిఖీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని అపోలో హాస్పిటల్, నారాయణ హాస్పిటల్, ఎనల్ హాస్పిటల్‌లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆసుపత్రులు నిర్వహిస్తున్న వివిధ రికార్డులను పరిశీలించారు. వారు రోగులకు అందిస్తున్న సేవలను, వాటి వివరణ నమోదు చేస్తున్న రికార్డులను కూడా నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ.. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా నెల్లూరులోని పలు ప్రవేట్ ఆసుపత్రులలో ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయడానికి 13 మంది అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసి ఈనెల 6వ తేదీ నుంచి 13వ తేదీ వరకు తనిఖీ చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశామని తెలియజేశారు. ప్రవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ ఆంధ్రప్రదేశ్ అల్లోపతి క్లినికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, 2002 కింద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఎవరైతే నమోదు చేసుకోరో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే నమోదు చేసుకున్న వాళ్ళ గడువు ఐదు సంవత్సరాలు అయిపోతుంటే ఒక నెల ముందుగానే రెన్యువల్‌కి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని, అలా చేయని వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాన్ని హెచ్చరించారు. ప్రతి ప్రవేట్ ఆసుపత్రి కూడా తప్పనిసరిగా పొల్యూషన్, ఫైర్, బయో మెడికల్ వేస్టేజీ అనుమతి పత్రాలు కూడా కలిగి ఉండాలని, ఆసుపత్రులు అందిస్తున్న సేవలు వాటికి వారు వసూలు చేసే రేటును కూడా రేటు బోర్డు ద్వారా తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రులు వారు కనీసంగా నిర్వహించాల్సిన ఓపి రిజిస్టరు, ఐపి రిజిస్టరు, కేస్ సీట్లు తదిత రిజిస్టర్లు కూడా తప్పనిసరిగా నిర్వహించాలని, అట్టి వాటిని తనిఖీ వచ్చిన అధికారులకు తప్పనిసరిగా చూపించవలసిందిగా కూడా తెలియజేశారు. ఈ తనిఖీలో వీరితోపాటు ఏపీడిమియోలజిస్ట్ డాక్టర్ ఎస్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి రాఖీలు కట్టిన ఆడపడుచులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ పలు ప్రాంతాల్లో శనివారం పర్యటించారు. ఏ ప్రాంతంలో పర్యటించినా మహిళలు ఆయనకు రాఖీలు కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సిటిలోని ఆడపడుచులు అందరూ రాఖీకట్టి తనకు అందించిన ఆశీస్సులు కొండంత బలాన్నిచ్చాయన్నారు. మీ అందరి ఆశీస్సులతో నెల్లూరు నగరాన్ని నెంబర్ వన్‌గా మారుస్తానని మంత్రి నారాయణ తెలిపారు. రాఖీ కట్టిన ప్రతి మహిళకు ఆయన ఆశీర్వాదం అందజేశారు.

## మురుగు కాలువ పూడిక తీయించండి సారు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ నేతాజీ వికాస్ కళాశాలకు వెళ్లే రహదారి మురుగు కాలువ పూడి పోయి మురుగునీరు వెళ్లేందుకు మార్గం లేక రహదారిపైకి వస్తున్నాయి. ఆ మార్గం గుండా ఎంతోమంది విద్యార్థులు ఆ స్థానిక నివాసులు వెళ్తూ ఉంటారు. ఆ మురుగునీరు రోడ్డుపైనే నిలిచి ఉంటుంది. ఆ నీటిలో ఉండనే విద్యార్థులు వెళుతూ ఉంటారు మురుగు కాలువ నీరు రోడ్డుపైకి రావడంతో దుర్వాసన వెదజల్లే దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఆ నీరు రోడ్డు ప్రక్కన వల్ల ప్రదేశానికి చేరి నిల్వ ఉండడంతో దోమలకు నిలయంగా మరి అనారోగ్య పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. కావున పంచాయతీ అధికారులు స్పందించి మురుగు కాలువ పూడిక తీయించి నీరు సక్రమంగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోగలరు అని స్థానిక నివాసులో కోరుతున్నారు.

# గిరిజనులు అన్ని రంగాలలో రాణించాలి : మేయర్ స్రవంతిజయవర్ధన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని గిరిజన భవన్ నందు ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, వెన్నెలకంటి రాఘవయ్య, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ గురుకుల పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలను చూసి వారిని అభినందనలు తెలియజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. గిరిజనలు కేవలం చదువులో మాత్రమే కాదు, క్రీడలు, వ్యాపారాలు, రాజకీయాలు వంటి అన్ని రంగాలలో ముందుకు రావాలని, విద్యార్థులు బాగా చదువుకోవాలని చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడి ఏపిఓ మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన మండలి



సలహాదారు సుబ్బయ్య, డివిఎంసి మెంబెర్ మాకాని వెంకటేశ్వర్లు, గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.